11

# పనిని సక్రమంగా నెరవేర్చడము

## (ఎఫెసీయులకు 6:5-9)

ఒక వ్యక్తి క్రైస్తవునిగా మారినందుకు తగిన ఫలితం అతని దినవారీ పనిలో కనబడుతుంది. ఒక వ్యక్తి పాపపు అంధకారం నుండి బయటకు పిలువబడి వెలుగులో నడుస్తూ దేవునిపోలి యుండుటకు ప్రయత్నిస్తునప్పుడు అతని పనుల్లో, ఉద్యోగంలో స్పష్టమైన మార్పు కనబడుతుంది. ఎందుకు అంత మార్పు కలుగుతుంది? మారుమనస్సు ప్రక్రియ జీవితంలోని ప్రతి విషయాన్ని దృష్టిస్తుంది. మారుమనస్సుకు ముందు అతని జీవితం స్వార్థపు ఆలోచనలతో నిండియుంటుంది. మారుమనస్సు తరువాత, అతని లక్ష్యాలు ఆత్మీయంగా మారిపోతాయి. అతడు క్రీస్తుకు తన జీవితాన్ని ఇవ్వకముందు "దీని ద్వారా నాకేంటి లాభం?" అని అనుకున్న వ్యక్తి క్రీస్తులోకి వచ్చాక "దీని ద్వారా నేను క్రీస్తును ఎలా మహిమ పరచగలను?" అని ప్రశ్నిస్తాడు.

సువార్త వెలుగు నిమిత్తం పాపపు అంధకారాన్ని విడిచిపెట్టడం ద్వారా అద్భుతమైన స్వేచ్ఛ లభిస్తుంది. క్రైస్తవునిగా మీకు నూతన శక్తి లభిస్తుంది. ఎందుకంటే మీరు స్వార్థపు దాస్యం నుండి విడుదల పొందారు. ఈ స్వాతంత్ర్యం మన వ్యక్తిగత సంబంధాలు (4:1–32), మన జీవిత నిర్ణయాలు (5:1–21), మరియు కుటుంబాలకు అన్వయించి యుంటుంది (5:22–6:4). ప్రస్తుత వాక్య భాగం 6:5–9లో మన మారుమనస్సు మన పని మరియు ఉద్యోగములో ఎలాంటి శక్తివంతమైన స్వాతంత్ర్యాన్నిస్తుందో దైవావేశిత గ్రంథకర్త వివరిస్తున్నాడు.

క్రైస్తవుడు దేవుని వెలుగును ప్రతిబింబించేలా పని చేస్తాడు. ఒకప్పుడు ఒక ఉద్యోగస్తుని వద్ద ఒకామె పని మనిషిగా ఉండేది. కాళ్ళు తుడుచుకునే మ్యాట్ క్రింద ఉన్న చెత్తను బాగుచేయడం లేదని అతడామెను ఎప్పుడూ తిడుతుండేవాడు. ఆ యువతి క్రైస్తవురాలైనప్పుడు, ఆమె వైఖరిలో వచ్చిన మార్పును అతడు వెంటనే గుర్తించాడు. ఆమెలో మార్పును అతడు గమనించాడు. తన జీవితంలోని మార్పును అతడెలా గుర్తిస్తాడోనని ఆమె అతనిని అడిగింది. అందుకతడు, "నువ్విప్పుడు డోర్ మ్యాట్ క్రింద ఊడుస్తున్నావు,"[1] అని అన్నాడు.

క్రైస్తవునిగా మారడం అనేది మతపరం ఆచారాలు, నైతిక నిర్ణయాలు, భాష, కుటుంబ సంబంధాలకు మాత్రమే అన్వయించబడుతుందా? కొంతమంది మార్పు అనేది తమ ఉద్యోగాలకు వర్తించదు అని భావిస్తుంటారు. క్రైస్తవ్యం అనేది తమ వ్యాపారానికి సంబంధించదు అని కొంతమంది అనుకుంటారు. కానీ వాక్యం అలా చెప్పడం లేదు. క్రైస్తవునిగా మీరు సత్యవెలుగు నిమిత్తం చీకటిని విడిచి దాన్ని జీవితపు ప్రతి విషయంలోనూ ప్రతిబింబిస్తున్నారు. వెలుగులో నడవడం అనేది మీ పనిలోనూ చూపించబడాలి.

ఈ వాక్య భాగం రెండు గుంపుల వారిని ఉద్దేశించింది: పనిచేయువారు మరియు పర్యవేక్షించువారు. రోమా కాలంలో బానిసలకు, యజమానులకు ఈ సూత్రాలు వర్తించేవి.

ఆధునిక కాలంలోనూ అవే సూత్రాలు ఉద్యోగులకు, యజమానులకు వర్తిస్తాయి. పనిలో క్రైస్తవులైన మనం ఇతరుల కంటే భిన్నంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడని ఈ వాక్యం సెలవిస్తుంది. మారుమనస్సు యొక్క ఫలితం ఆ వ్యక్తి యొక్క దినసరి పనుల్లోనూ కనబడాలి.

## పని యొక్క ప్రాథమిక సూత్రాలు

ఎఫెసీయులకు 6:5-9 వాక్య భాగం పని నిమిత్తం ఆరు సాధారణ సూత్రాలను అందిస్తుంది. అవి పనివారికీ, యజమానులకూ వర్తిస్తాయి. మీరిప్పుడు క్రైస్తవులు, మీ పనిని ఈ సూత్రాల కనుగుణంగా మలుచుకోండి. మీరు అధకారంలో అనుసరించిన విధానాలనే ఇప్పుడు అనుసరించ వీలులేదు. మీరు దేవుని పిల్లలని తెలియజెప్పేలా మీ పని ప్రకాశవంతంగా ఉండాలి.

ఈనాటి పనుల్లో, యజమానులు అనేక వాగ్దానాలు చేస్తారు. కానీ దాన్ని నిలబెట్టుకోరు. అలాగే ఉద్యోగులు తమకు జీతం ఇస్తున్న కంపెనీ నుండే దొంగిలిస్తూ తమ పాపాన్ని కప్పిపెడుతుంటారు. ఈనాటి వ్యాపార రంగంలో యథార్థత, నిజాయితీ, సత్యం అనేది ఎక్కడా కనబడుటలేదు. కొంత మంది క్రైస్తవులు కూడా తాము ఇది వరకు చీకటిలో జరిగించియున్న ప్రకారము తమ వ్యాపారాన్ని ఇప్పుడూ జరిగించడం అవమానకరం. మాట నిలబెట్టుకోలేని వారు, తమ యథార్థత ప్రశ్నార్థకంగా ఉన్న క్రైస్తవ ఉద్యోగులూ చాలా మంది ఉన్నారు. కొంతమంది క్రైస్తవ ఉద్యోగులు తమ కంపెనీపట్ల నిర్లక్ష్యంగా ఉంటూ తమకియ్యబడిన స్వేచ్ఛను దుర్వాపారం చేస్తుంటారు. మీరిప్పుడు క్రీస్తులోకి వచ్చియున్నారు కాబట్టి ఈ క్రింది సూత్రాలను అన్వయించుకుంటూ మీ ఉద్యోగం మరియు వ్యాపారంలోనూ తెలియజేయాలి.

*సూత్రము 1: భయముతోను, వణకుతోను పనిచేయాలి* (5ఎ వచనం). అంటే మీరు ఇతరులకు భయపడుచున్నారు. కాబట్టి మీ పనిని పూర్తి చేస్తున్నారు. అని దీనర్థం కాదు. లోకంలో వ్యాపారం చేసేవారు ఇతరులకు భయపడుతుంటారు. వారు ఇతరులకు చిరాకు కలిగిస్తారేమోనని, అమ్మకాన్ని పోగొట్టుకుంటామని లేదా ఉద్యోగం నుండి తొలగింపబడతామోనని భయపడుతుంటారు. లాభాలు పోతాయోమోనని వారు భయపడుతుంటారు. అటువంటి భయాల వలన వ్యాపార రంగంలో నాణ్యత తగ్గి నిర్లక్ష్యం పెరిగిపోతుంది. మీరు క్రైస్తవులయ్యారు కాబట్టి మీ వ్యాపారం గురించి మరియు ఇతరులతో నడపించే వ్యవహారాలను గురించి మీ పరలోకపు తండ్రి ఏమనుకుంటాడోనన్న భయంతో మాత్రమే మీరు పని చేయాలి. ఒకవేళ క్రైస్తవుడు తన వ్యాపారం మునుపటిలానే ఉంటే, అతడు దేవుని న్యాయ విమర్శ దినమందు భయముతోను, వణకుతోను నిలిచియుండాలన్న భయం కలిగియుండాలి.

*సూత్రము 2: మీ లక్ష్యం మీద దృష్టియుంచండి* (5బి వచనం). వ్యాపారంలో మీ లక్ష్యం ఏమిటి? మనం లోకంలో యుండగా మన ఏకైక లక్ష్యం దేవున్ని ఘనపర్చడమేనని మర్చిపోకండి (ప్రసంగి 12:13, 14). ఈనాటి వ్యాపార రంగం విజయం కోసం తహతహలాడుతుంది. ప్రజలు మోసగించబడుతూ దురాశతోనున్నారు (లూకా 12:15). మరింతగా ఆస్తులను, ఘనతను, హోదాను కూడబెట్టుకోవాలని కంగారు పడుతూ తమ ఆత్మలను పోగొట్టుకుంటున్నారు (లూకా 12:16-21). అయితే తమ జీవితంలో

విజయం కోసం, లక్ష్యం కోసం దురాశను ఆశ్రయించినందుకు అనేకమంది తీర్పు దినాన ఖండించబడతారు. క్రైస్తవునిగా మీ పనిలో లక్ష్యాన్ని మీరు విస్మరించకూడదు. "క్రీస్తు వలె" జీవించువారు "యథార్థ హృదయం" కలిగియుంటారు.

*సూత్రము 3: యథార్థతను కలిగియుండుడి* (6ఎ. వచనం). పనిచేసే చోట ఉండే సాధారణ సమస్య ఏమిటంటే, యజమానులు చూస్తున్నప్పుడే ఉద్యోగులు పని చేస్తారు. వారి దృష్టి మరోచోట ఉన్నప్పుడు ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటారు. తప్పుడు వైఖరి యథార్థత లేకుండా చేస్తుంది. రోజులో ప్రతి క్షణం దేవుని ముందు ఉంటుందని క్రైస్తవునిగా మీరు గుర్తించాలి. కాబట్టి ఒంటరిగా ఉన్నా లేదా ఎవరైనా ఉన్నా మనస్సాక్షి ప్రకారం మీరు పని చేయాలి.

*సూత్రము 4: శక్తి కొలది పనిచేయండి* (6బి. వచనం). క్రైస్తవుడు కష్టపడువానిగా పేరు పొందాడు. అతడు తన పనికి తన్నుతాను అప్పగించుకుని శక్తికొలది పని చేస్తాడు. ఇతరులయితే శ్రమ పడకుండా, బద్ధకంగా, ఆవులిస్తూ పని చేస్తారు. క్రైస్తవుడు "ఇష్ట పూర్వకంగా" పని చేస్తాడు.

*సూత్రము 5: మంచి పేరు తెచ్చుకోండి* (7వ వచనం). యజమానికి, కంపెనీకి, సమాజానికి మేలు కలిగేలా క్రైస్తవుడు పని చేస్తాడు. అతనికి గుర్తింపు లేకున్నా, కష్టపడి పని చేస్తాడు. అతనికి మంచి ప్రోత్సాహం వచ్చినా, రాకపోయినా శక్తివంచన లేకుండా పని చేస్తాడు. అతడు ప్రభువు నిమిత్తమే పని చేస్తున్నానని గ్రహిస్తాడు. యజమానికి, ఉద్యోగులకు నిస్వార్థం అనేది కష్టతరమే అయినా అది క్రైస్తవులకు అవసరమైనది.

*సూత్రము 6: మీ ప్రతి ఫలమును గుర్తించండి* (8వ వచనం). క్రైస్తవుడు తన శక్తి కొలది, కంపెనీ శ్రేయస్సు కోసం కష్టపడతాడు. ఎందుకంటే, తీర్పు దినం రాబోతుందని, అప్పుడు దేవుడు, తన పనికి జీతమును ఇస్తాడని అతనికి తెలుసు. క్రైస్తవ పని నైతికత ప్రకారం పని చేయువారు మంచి ఫలమును పొందుతారు. మోసం చేసినవారు, అబద్ధమాడినవారు, స్వలాభపేక్షనాశించువారు ప్రభుని చేత ఖండింపబడతారు. హోదా, ఆర్థిక లాభాలకు సంబంధం లేకుండా ప్రభువు తన తీర్పును ఇస్తారు. నీతి చేత కొద్దిగా కూడబెట్టినవారు అధికంగా ఆశీర్వదించబడతారు. మోసం, కుయుక్తి చేత అధికంగా కూడబెట్టినవారు సమస్తాన్ని కోల్పోతారు. "నెమ్మది లేకుండ విస్తారమై ధనముండుట కంటే యెహోవా యందలి భయభక్తులతో కూడ కొంచెము కలిగియుండుట మేలు" (సామెతలు 15:16) అని వాక్యం హెచ్చరిస్తుంది.

కొంతమంది తామెంతో సాధించాలని దేవుని ఎదుట నిల్చుంటారు కానీ వారి ప్రయాస అంతయూ వ్యర్థము ఎందుకంటే వారు వాక్య ప్రకార సూత్రాలను అనుసరించలేదు. నీ పనిలో నువ్వు *ఏం చేస్తున్నావు, ఎలా చేస్తున్నావు* అన్న విషయాలు నిత్యత్యముగా ప్రధానమైనవి.

## క్రైస్తవ పనివానికి కొన్ని స్థిరమైన మార్గదర్శకాలు

వాక్యంలోని ఈ భాగం మంచి పాఠాన్ని అందిస్తుంది: పనిలో తమ నడవడిక ఎలా ఉందన్న విషయం దేవునికి ప్రధానమైది. పనులలో తాము దేవుని సేవించలేమని కొంత మంది అనుకుంటారు. అయితే పనిలో క్రైస్తవ యజమానులు, ఉద్యోగులు దేవునికి అంగీకారంగా ఉండేందుకు నాలుగు మార్గదర్శకాలను పౌలు సూచిస్తున్నాడు.

*మనం దేవుని గౌరవిస్తున్నాం గనుక పని విషయమైన సంబంధాలలో గౌరవం తప్పకుండా ఉండాలి* (5, 6, 9 వచనాలు). ప్రతి ఒక్కరూ ఒకరియెడల ఒకరు గౌరవం కలిగియుండాలని దేవుడు కోరుతున్నాడు. ఉద్యోగి యజమానిని గౌరవించాలి. ఉద్యోగులు ఒకరినొకరు గౌరవించుకోవాలి. యాజమాన్యం ఉద్యోగుల ఎడల దయగా ఉండాలి. నిజమైన గౌరవం అడిగితే రాదు. కొంతమంది దాన్ని ఇతరుల నుండి పొందలేరు కాబట్టి దీన్ని అడిగి మరీ ఇప్పించుకుంటారు. క్రైస్తవుడు అన్యుని నిమిత్తం పని చేస్తుంటే తన అధికారులను గౌరవించాలని దేవుడు చెప్తున్నాడు.

క్రైస్తవుడు తన తలాంతు ప్రకారం యథార్థంగా, శక్తి కొలది పని చేయాలి. మనకు అన్ని రకాల తలాంతులు లేవు కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పనినీ చేయలేరు. ఏం చేయాలన్నా విషయమై క్రైస్తవ ఉద్యోగులు యాజమాన్యం తార్కికంగా ఆలోచించాలి. మీరు చేస్తున్న పని ద్వారా క్రీస్తుకు, దేవునికి మహిమ తేవడమే క్రైస్తవునిగా మీ లక్ష్యం. దీన్న దృష్టిలో ఉంచుకొని మీ సామర్థ్య ప్రకారం, మీ పరిధులను నిర్దేశించండి.

*మన పని విషయమైన సమర్పణలో నమ్మగల స్వభావం కనిపించాలి* (7వ వచమను). క్రైస్తవ ఉద్యోగి నమ్మకస్తునిగా ఉండాలి. కొన్ని గుంపుల్లో, ఆధారపడినవారిగా నున్నందుకు కొంత పైకం చెల్లించబడుతుంది. క్రైస్తవుడు వీటిల్లో ఉండాలి. కొంతమంది యజమానులు జ్ఞానంగా, నిజాయితీగా, అవగాహన గలవారుగా ఉంటారు. క్రైస్తవుడు అందులో ఉండాలి.

*పనిలో నమ్మకంగా యున్నందుకు ప్రతిఫలం ఉంటుంది* (8వ వచనం). క్రైస్తవుడు క్రీస్తు తనను చూస్తున్నాడన్న విషయాన్ని ఎరిగి కష్టపడుతూ, యథార్థంగా, నిజాయితీగా ఉంటూ మాటలో, చేతలో నమ్మకంగా ఉంటాడు. వ్యాపారం చేసే విధానం, ఒప్పందాలు, ఇతరులకు చూపే మర్యాద విషయమై వ్యాపారులు తీర్పు తీర్చబడతారు. క్రైస్తవుడు వ్యాపార లాభాపేక్షకోసం నిత్యత్వాన్ని విస్మరించకూడదు. యజమానియైనా, శ్రామికుడైనా, ఉద్యోగియైనా, పర్యవేక్షకుడైనా, పనివాడైనా అతనికియ్యబడిన పనిని బట్టి దేవుని నుండి జీతం పొందుతాడు.

## ముగింపు విషయాలు

చీకటిని విడిచి వెలుగులో నడిచేందుకు పిలువబడిన మీరు లోకం కంటే భిన్నంగా ఉండాలి. సువార్తకు మీరు విధేయులైనప్పుడు మీరు దేవుని సొత్తుగా ప్రత్యేకింపబడ్డారు. ఆరాధనలో, మీ పరిచర్యలో మీ వ్యత్యాసం కనబడుతున్నా అది మీ పనిలో స్పష్టంగా తెలియాలి.

మీరిప్పుడు మీరు పని చేస్తున్నచోట వెలుగుగా ఉండాలి. మీ మార్పును చూచి మీ యాజమాన్యం, సహోద్యోగులు ఆశ్చర్యపడాలి. మీ అనుదిన పనిలో క్రైస్తవ్యం భిన్నమైన లక్ష్యాన్ని ఇస్తుంది. దేవుడు మెచ్చే యజమాని లేదా ఉద్యోగిగా మీరుండాలి. క్రైస్తవ పని సంబంధ నైతిక సూత్రాన్ని మీరు అనుసరించారు. కాబట్టి విమర్శ దినాన మీరు ఆశీర్వదించబడతారు. పనిలో మీ దృష్టిని కోల్పోకండి. గర్వం చేత సాతానుడు ఇచ్చే విజయం కోసం ఆశించకండి. పనిలో దేవున్ని ఘనపర్చనందుకు "నా నుండి తొలగిపో" అన్న మాట విమర్శ దినాన వినబడడం ఎంత విషాదకరం! లోకపర పని సంబంధ సూత్రములు గాక ఎఫెసీయులకు 6:5–9లోని సూత్రములను పాటించుదాం!